వార్త, హైదరాబాద్, ఆదివారం 6, జూలై 2025

# ముగిసిన దోస్త్-2025 అడ్మిషన్ల ప్రక్రియ

## మూడు విడతల్లో సీట్ల కేటాయింపు

## కాలేజీల్లో చేరడానికి శనివారంతో ముగిసిన గడువు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసినట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు.

సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు.

రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం(జులై 5) వరకు అవకాశం కల్పించగా .. గడువు కాస్త ముగిసింది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను దోస్త్ అధికారులు సోమవారం ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్రంలో 4లక్షలకిపైగా డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# రేపు ఐసెట్-2025 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఎంబిఏ, ఎంసిఏ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఐసెట్-2025 కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మాసబ్ ట్యాంక్‌లో గల తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఐ సెట్ ఫలితాలను విడుదల చేయనున్నారని ఐ సెట్-2025 సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ సెట్ పరీక్షలకి 90.51 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షను జూన్ 8, 9తేదీల్లో నిర్వహించారు. మూడు సెషన్‌లలో కలిపి 90.51 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐ సెట్-2025కి 71,746 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,938 మంది పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జోన్లలో 93 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకి 34,409 మంది పురుషులు దరఖాస్తు చేసుకోగా.. 37,331 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం మూడు సెషన్‌లలో 71,746 మందికిగాను.. 64, 938 మంది(90.51 శాతం) హాజరయ్యారు. ఐ సెట్ ప్రాథమిక కీని జూన్ 21న విడుదల చేయగా.. అభ్యర్థుల నుంచి జూన్ 26వరకు అభ్యంతరాలను స్వీకరించారు. సోమవారం ఫలితాలను విడుదల చేయనున్నారు.

ఆంధ్రప్రభ ఆదివారం 6-7-2025

# నేటి నుంచి ఇంజనీరింగ్ ప్రవేశాల నమోదు


## • ఇప్పటికే 94, 265 విద్యార్థుల పేర్ల నమోదు • సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన 66, 747 మంది విద్యార్థులు • అందుబాటులో 89,970 సీట్లు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ**:ఇంజినీరింగ్ ప్రవేశాల్లో అత్యంత కీలకమైన సీట్ల నమోదు ప్రక్రియ ఆదివారం ప్రారంభం కానుంది. వెబ్ ఆప్షన్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే విద్యార్థులకు ఇదే కీలకంగా మారింది. మొత్తం 3 విడతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. కౌన్సెలింగ్ ప్రక్రియ గత నెల 28 నుంచి ప్రారంభం కాగా.. తొలి దశ కౌన్సెలింగ్ కోసం 7వ తేదీ వరకు సీట్ల నమోదు వెసులుబాటు కల్పించింది. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకుని, ధృవపత్రాల పరిశీలన పూర్తయిన విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటోంది. దీనికి 10వ తేదీ వరకు గడువు వుంది. శనివారం సాయంత్రం వరకు 94,265 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 66,747 మందికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చే నాటికి దాదాపు 2 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ప్రభుత్వ వర్సిటీలకు చెందిన కాలేజీలు 19 ఉన్నాయి. మొత్తం 175 కాలేజీలు గత ఏడాది కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. ఈఏడాది పాలమూరు వర్సిటీ, శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్‌లో కొత్త కళాశాలలు మంజూరైన సంగతి తెలిసిందే. వాటిల్లో ఈడబ్ల్యూఎస్ కోటా కలుపుకొంటే కొత్తగా 528 సీట్లు అందుబాటులోకి వస్తాయి. జేఎన్‌టీయూహెచ్.. ఏఐసీటీఈ నుంచి ఆమోదం పొందిన సీట్లు మరో 7 వేలు వరకు ఉన్నాయి. దీంతో 176 ఇంజినీరింగ్ కాలేజీలు కౌన్సెలింగ్ జాబితాలో ఉంటాయి. వీటి పరిధిలో 89,970 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి.

మన తెలంగాణ
ఆదివారం 6, జులై 2025

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో నేటినుంచి వెబ్ ఆప్షన్ల నమోదు

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో భాగంగా ప్రస్తుతం స్లాట్ బుకింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుండగా, ఆదివారం(జులై 6) నుంచి కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభంలోగా కాలేజీలు, సీట్ల సంఖ్య ఎంతో తేలాల్సి ఉంది. గతేడాది కన్వీనర్, బి.కేటగిరీ కలిపి మొత్తం 175 కళాశాలల్లో 1,18,989 సీట్లున్నాయి. అయితే ఈసారి రాష్ట్రంలో బి.టెక్ సీట్ల సంఖ్య పెరిగే అవకాశమున్నప్పటికీ మొదటి విడత కౌన్సెలింగ్‌లో ఉండకపోవచ్చనే విద్యాశాఖ వర్గాలు భావిస్తున్నాయి.



ఈ నెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ కౌన్సెలింగ్ మధ్యలో కొత్త వాటిని చేరే అవకాశం కూడా ఉంది. రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయి. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తగా 240సీట్లు అందుబాటులోకి రాగా, పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో 180 సీట్లు, ఎర్త్ సైన్స్ వర్సిటీ ఆఫ్ తెలంగాణగా అప్‌గ్రేడ్ అవుతున్న కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో 300 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితోపాటు గతేడాది జెఎన్‌టియుహెచ్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చి ఎఐసిటిఇ నుంచి ఆమోదం పొందిన సీట్లు 7 వేలు ఉన్నాయి. అలాంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో మొదటి కొత్త సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, అనుబంధ గుర్తింపు కోసం జెఎన్‌టియుహెచ్‌కు ఈసారి 136 ఇంజనీరింగ్ కాలేజీలు దరఖాస్తు చేసుకోగా, ఆయా కళాశాలల్లో వర్సిటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న వాటిలో 70 కాలేజీల్లో వివిధ లోపాలు ఉన్నట్లు గుర్తించింది. అయితే ఆ కాలేజీలు అవసరమైన పత్రాలు సమరించి, సరైన వివరణ ఇచ్చిన నేపథ్యంలో ఆ కళాశాలలకు వర్సిటీ అనుబంధ గుర్తింపు జారీ చేసింది.

## సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 66747 మంది హాజరు

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా శనివారం నాటికి 94,265 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 66,747 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఈ నెల 7వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంది. స్లాట్ బుకింగ్ ఆధారంగా ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఈనెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయింపు జరుగనుంది. అంతకుముందు ఈసారి కొత్తగా జోసా తరహాలో ఈ నెల 13వ తేదీన మాక్ సీట్ కేటాయింపు చేయనున్నారు. అనంతరం ఈ నెల 14, 15 తేదీలలో అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • ఆదివారం 6 జూలై 2025

# సీయూఈటీ-యూజీ లోపభూయిష్ఠంగా?

## పరీక్ష పత్రం సరళిపై ఆందోళనలు

న్యూఢిల్లీ, జూలై 5: దేశంలోని వివిధ కాలేజీలు, యూనివర్సిటీల్లో యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష (సీయూఈటీ-యూజీ) వ్యవస్థ లోపభూయిష్ఠంగా మారిందన్న విమర్శలొస్తున్నాయి. ఈ నెల 4న సీయూఈటీ-యూజీ ఫలితాలు విడుదలయ్యాయి. అయితే పరీక్ష పత్రం సరళి, మూల్యాంకనంలో తప్పులు, ఒక స్ట్రీమ్ నుంచి మరోదానిలోకి మారడంలో అడ్డంకులు, సహేతుకంగా లేని నార్మలైజేషన్ ప్రక్రియ తదితరాలపై విద్యార్థులు, నిపుణులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. స్కోరింగ్ విధానం, వ్యవస్థాగత వైఫల్యాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎకనామిక్స్ (ఆనర్స్), బీఎంఎస్ వంటి కోర్సుల్లోకి మారాలని భావించే సైన్స్ విద్యార్థులను సీయూఈటీ-యూజీ 2025 స్వరూపం తీవ్ర ఒత్తిడికి గురిచేసింది. ప్రశ్నపత్రం సరళి సబ్జెక్టు మారడాన్ని కఠినతరంగా మార్చింది. తమ కోర్ సబ్జెక్టులు మినహా మిగిలిన వాటిలో రాణించాల్సి రావడం వారికి ఇబ్బందికరంగా పరిణమిస్తోంది. ఇక ఐదు సబ్జెక్టులే ఎంచుకోవాలన్న నిబంధన విద్యార్థులకున్న ఆప్షన్లను పరిమితం చేస్తోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రస్తుత విధానంలో పరిమితులెన్నో...

- క్లిష్టత స్థాయితో సంబంధం లేకుండా ఒకే సంఖ్యలో ప్రశ్నలు ఇవ్వడం, పరీక్ష వ్యవధిని అందరికీ ఒకేలా వర్తింపజేయడం అన్యాయమనే వాదన ఉంది.
- విద్యార్థులకు వచ్చిన పర్సంటైల్‌ను కాకుండా మొత్తం మార్కులను పరిగణనలోకి తీసుకోవడం కూడా స్ట్రీమ్ మారాలని భావించే సైన్స్ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతోంది.
- రాష్ట్ర బోర్డులు, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కంటే సీబీఎస్ఈ విద్యార్థులు ముందంజలో ఉంటారు. ఈ నేపథ్యంలో సమాన అవకాశాల కోసం 'ఒకే దేశం ఒకే సిలబస్'ను అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.
- సీయూఈటీ-యూజీ పరీక్షను దాదాపు నెల రోజుల పాటు, వేర్వేరు షిఫ్టుల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో నార్మలైజేషన్ ప్రక్రియ అసంబద్ధంగా మారిందని, ఇది చాలావరకూ దుర్వినియోగమవుతోందని ఆరోపణలొస్తున్నాయి.

# డిప్లొమోను ఇంటర్‌తో సమానంగా పరిగణించాలి: హైకోర్టు

హైదరాబాద్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్‌తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులను ఇంటర్ అర్హతగా నిర్ణయించిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని ఆదేశించింది. ఇంటర్ అర్హతగా ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లొమో కోర్సు (డీఈఈసెట్-2025) చేసేందుకు అనుమతించడం లేదంటూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2001లో జారీచేసిన జీవో 112 ప్రకారం పాలిటెక్నిక్ డిప్లొమోను ఇంటర్‌కు సమానంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఏకీభవించిన హైకోర్టు ఆయనను కౌన్సెలింగ్‌కు అనుమతించి, అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది.

THE HINDU
Hyderabad
Sunday, July 6, 2025
HYDERABAD

IN BRIEF

## TGICET-2025 results to be released tomorrow

The Telangana Council of Higher Education and Mahatma Gandhi University, Nalgonda, will release the results of TGICET-2025, for admissions into MBA and MCA programmes, at 3 p.m. on Monday. Candidates can access the results on https://icet.tgche.ac.in

Telangana Today

Sunday
July 6, 2025
HYDERABAD

HYDERABAD

# Results

The Telangana Integrated Common Entrance Test (TG ICET) 2025 results will be declared on July 7. TGCHE Chairman Prof V Balakista Reddy and Mahatma Gandhi University, Nalgonda, Vice Chancellor Prof. Khaja Althaf Hussain will declare the results at 3 pm. Results will be available for download on the website https://icet.tgche